# శ్రీకాళహస్తీశ్వర శతకం - సామాజిక విశ్లేషణ.

G.దౌలమ్మ

తెలుగు ఉపన్యాసకురాలు

ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల, వనపర్తి.

చరవాణి: 8179266902

Gantasandhya3466@gmail.com

## వ్యాస సంగ్రహం:

తెలుగు నాట క్రీస్తు శతకం 12వ శతాబ్దంలో "శతక" సాహిత్య ప్రక్రియ ఆవిర్భవించింది. తెలుగు సాహిత్యంలో శతకానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. శతకం సర్వజనామోదం పొందిన శక్తివంతమైన సాహిత్య ప్రక్రియ. శతకం దేశీ కవిత శాఖకు పూచిన పువ్వు కాదు అని డాక్టర్ కే గోపాలకృష్ణరావు శతక సాహిత్య పుట్టుక గురించి " శతక సాహిత్య వికాసంలో" వివరించారు. తెలుగులో మొదటి శతకం శివ తత్వ సారం ను శతక కవిత్వం నాకు ఉదాహరణగా పేర్కొంటారు. శ్రీకాళహస్తీశ్వర శతకం ప్రధానంగా భక్తి ,నీతి శతకాలే సర్వ జనాభిమానం పొందాయి. అంతటి విశిష్టత కలిగిన శతకాల్లో ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర శతకం ఒకటి. శతకానికి సంఖ్య నియమ ,మకుట నియమం, చందు నియమం ప్రధానంగా ఉంటాయి.

**KEY WORDS:**

శ్రీకాళహస్తీశ్వర శతకంలో శైవభక్తి ,ధర్మాన్ని, న్యాయాన్ని కేవలం వ్యక్తిగతంగానే కాకుండా సమాజంలో కూడా పటిష్టం చేయాలని సూచించారు. ఆత్మాశ్రయం రాజనింద ,వైరాగ్యం, రాచరిక, ఆర్థిక అంశాలు సామాజిక అంశాలను ఆవిష్కరిస్తూ ప్రతి ఒక్కరూ సజీవ ధర్మం మరియు మంచితనంతో జీవించాలని సంక్షిప్తంగా చెప్పే శతకమే శ్రీ కాళహస్తీశ్వర శతకం.

## ఉపోద్ఘాతం:

ధూర్జటి శ్రీకాళహస్తీశ్వర శతకంలో సమాజం, మానవ మనస్తత్వం అనే గుణాలు కథ వస్తువులుగా స్వీకరించారు. రాయల వారి కాలం ప్రబంధ సాహిత్యానికి స్వర్ణ యుగంగా చెబుతారు. ఆ ప్రబంధాలకు తీసుకొని విధంగా శతకానికి గౌరవం కలిగేటట్టుగా శ్రీకాళహస్తీశ్వర శతకాన్ని ధూర్జటి గారు తీర్చిదిద్దారు. రాసి ప్రజలకు దగ్గరైన గొప్ప కవి ధూర్జటి. శ్రీకాళహస్తీశ్వర శతకం ఈనాటి సమాజానికి వర్తిస్తుంది.

**ప్రధాన విషయం:**

**శ్రీకాళహస్తీశ్వర శతకం:**

ధూర్జటి శైవ కవి ,శుద్ధ శైవుడు. భక్తి శతకాలలో శ్రీకాళహస్తీశ్వర శతకం ఒకటి. ధూర్జటి రాసిన శ్రీకాళహస్తీశ్వర శతకంలో మొత్తం 116 పద్యాలు ఉన్నాయి. దీనిలో శైవభక్తి ఆత్మ శ్రేయ, రాజనిందా తోపాటు , వైరాగ్య భావనలకు సంబంధించిన ఎన్నో పద్యాలను రాశాడు. ధూర్జటి తన ఇష్టదైవమైన పరమేశ్వరునికి నివేదించుకున్నాడు. ఈ శతకంలో సాహిత్య స్పృహతో పాటు, సమకాలీన సామాజిక స్పృహ వీరి రచనల్లో కనిపిస్తుంది. అంతేకాకుండా నిర్భయంగా రాజులని నిందించిన తీరు, సంసార జీవితం పట్ల విముఖతను ప్రకటించడం వంటివి ఈ శతకంలో కనిపిస్తాయి . సామాజిక లోతులో ఉన్న ప్రజల హక్కులు అంగీకారం లేని పరిస్థితులను కవి ఆవేదనతో వ్యక్తం చేశారు.

1. **భక్తితత్వం.**

భక్తి అనేది పరమేశ్వరుని పైన అవిచ్ఛిన్నమైన ప్రేమ విశ్వాసం మరియు ఆరాధన కనిపిస్తాయి ఈ శతకంలో భక్తి ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది.

1. ***శా .శ్రీ విద్యుత్కలితా జవంజవ మహాజీమూత పాపాంబు ధా***
***రా వేగంబున మన్మ నోబ్జా సముదీర్ణ త్వంబు గోల్పోయితిన్***
***దేవా! నీ కరుణ శరత్సమయ మింతేజాలు చిద్భావన***
***సేవన్ దామర తంపర్తి మనియోదన్ శ్రీకాళహస్తీశ్వరా! (1వ పద్యం)***

ఈ పద్యంలో ఈ సంసార మహా మేఘం. అందులో సంపదలు మెరుపుతీగలు ,పాపం అనే జడివాన మబ్బుల నుండి కురుస్తున్నది .ఆ వర్షంలో నా హృదయం తడిచి వివేకాన్ని కోల్పోయిందని పేర్కొన్నారు.

1. **శా . సంతోషించితిజాలురతి రాజ ద్వారా సౌఖ్యంబులన్**
**శాంతింబొందితిజాలు జాలు బహు ద్యము రాజద్వారా సౌఖ్యంబులన్**
**శాంతి బొందేదా చూపు బ్రహ్మపద రాజద్వారా సౌఖ్యంబుని**
**శాంతుడనౌదు నీ కరుణచే శ్రీకాళహస్తీశ్వరా!**

ఈ పద్యంలో శివుని పైన ఉన్న భక్తితో పాటు, కుటుంబ జీవితం పట్ల తన వైరాగ్యాన్ని కూడా తెలియపరిచారు.

సామాజిక అంశాలు:

సామాజిక అంశాలు ఇతివృత్తంగా వచ్చిన శతకాల్లో ప్రముఖ శతకంగా శ్రీకాళహస్తీశ్వర శతకంలో పేర్కొనవచ్చును. ఈ శతకంలో సాంఘిక ,రాచరిక ,భక్తితత్వం అనే అంశాలు

అనేకం ఉన్నాయి. ఈ నేటి సమాజానికి శ్రీ కాళహస్తీశ్వర శతకం నేరుగా సరి పోతుంది. శతకాలకు సమాజం వస్తువు కావడం చేత శతక సాహిత్యంలో లెక్కకు మించి సాంఘిక విషయాలు వెల్లడి అవుతుంది. శతకాలలో కవులు వ్యక్తిగతంగా తమ అనుభవించిన కష్టనష్టాలను వ్యక్తుల గుణశీలాధులను సామాజిక అంశాల్లో కనిపిస్తాయి.

సమాజంలో కొందరు కొడుకులు పుట్టారని దుఃఖిస్తారు కానీ ధృతరాష్ట్రునికి 100 మంది కొడుకులు పుట్టినప్పటికీ ఏ విధమైన లాభం లేదు అన్ని, కొడుకులు లేకపోయినా శు క యోగేంద్రునకు దుర్గతులు కలగలేదు కదా! కొడుకులు లేకపోయినా జ్ఞాని అయితే ముక్తి పొందుతాడు అని కొడుకులు పుట్టారటంచు (28) అనే పద్యంలో ధూర్జటి వివరించారు. మానవుడు కోరికలతో ఎప్పుడు లౌకిక జీవితాన్ని గడుపుతాడని (32) వపద్యంలో మనుషులు చనిపోతునప్పుడు కూడా బ్రతకడానికే ప్రయత్నిస్తారని,(34) వ పద్యంలో సమాజ స్వభావాన్ని దూర్చటి చిత్రించారు. సమాజంలో వ్యక్తుల మధ్య ఎక్కువ తక్కువ లకు కులంతో పాటు దనం కూడా కారణమని ఈ శతకంలో పేర్కొన్నాడు.

ధూర్జటి అనేక స్త్రీ భోగాలు అనుభవించడం పడుతుల కొనగోల్ల వలన శరీరం కాయలు కాచిందని, శృంగార విలాసాల వలన యుక్త వయసు అయిపోయిందని, తల బట్ట కట్టిందని సంసార జీవితం పై రోత కలిగిందని ఈ బంధాల నుండి ముక్తి ప్రసాదించమని అప్పటి సంస్కృతిక సమాజా రూపాన్ని-------

1. శా.. **కాయల్ గాచే వదూ నఖగ్రములచే గాయంబు, వక్షోజముల్**
   **రాయాన్ రాపడే రోము, మన్మధ విహార క్లేశ విభ్రాంతిచే**
   **బ్రాయం బాయెను, బట్టగట్టే దల, చెప్పన్ రోత సంసారమే**
   **జేయంజాల విరకూత్ జేయ గదవే శ్రీకాళహస్తీశ్వరా!. (14వ పద్యం).**
   **అనే పద్యంలో తెలియజేస్తూ శివుని వేడుకున్నాడు.**

2. ధూర్జటి శతకంలో విద్య లేకపోయినా మోక్షాన్ని పొందవచ్చు అనే విషయాన్ని ఇలా చెప్తున్నాడు సాలెపురుగు ఏ వేదాలు చదివింది? పాము ఏ శాస్త్రాలను వల్ల వేసింది? ఏనుగు ఏ విద్యను అభ్యసించింది? ఎరుకలు వాడైన తిన్నాడు ఏ మంత్రాన్ని జపించాడు? మీరెవరు ఏ చదువులు నేర్వలేదు కానీ మోక్షాన్ని పొందారు కాబట్టి శివునిలో ఐక్యం కావాలంటే చదువులకన్నా, భక్తి ముఖ్యం అని ధూర్జటి ఈ క్రింది పద్యంలో తెలియజేశారు..

**శా ఏ వేదంబు బ్రరించేలూత భుజగం బై శాస్త్రముల్ చూ చెద్ర**
**నే విద్యాభ్యాసనం బోనార్చె గరి , చెంచే మంత్ర మూపించే, బ్రో**
**శ్రీ విర్భవ నిదానముల్ చదువులయ్య కావు నీ పాదసం**
**సేవ శక్తియే కాక జంత తాతికిన్ శ్రీకాళహస్తీశ్వరా! (13వ పద్యం)**

దీనిని బట్టి చదువు లేకపోతే ముక్తి వస్తుందని కాదు అర్థం. ధూర్జటి చదువుకున్నవారైనా చదువు లేని వారైనా ఆ పరమేశ్వరునిపై భక్తి ఉన్న వారందరికీ ముఖ్య లభిస్తుందని చెప్పారు.

1. **చదువులు నేర్చిన పండితాదములు స్వేచ్ఛ భాషన క్రీడలన్**
   **వదరన్ సంశయ భీకారాటవుల ద్రోవల్ దప్పి వర్తింపగా**
   **మదన క్రోధ కిరాతులందుగాని బీమాద్రడి వేదాంకినం**
   **జెదరన్ జితము చిత్తగింప గదవే శ్రీకాళహస్తీశ్వరా! (70 వ పద్యం)**

ఈ పద్యంలో చదువుకున్న వారు అందరిని కాకుండా కొందరిని మాత్రమే పండితాదములు అన్నాడు వీళ్ళు సభలలో చెప్పే మాటలకు నిజమేదో అబద్ధం ఏదో తెలుసుకోలేక తికమకలో ఉన్నాను. కాబట్టి ఈ దయనీయ స్థితిని తొలగింపమని వేడుకున్నాడు.

3. **రాచరిక అంశాలు:**

ఈ శతకంలో ధూర్జటి తాను ఎదుర్కొన్న రాచరిక వ్యవస్థ స్వరూపాన్ని లోపాలను రాజులూ వారి గుణాన్ని నిర్మోహమాటంగా ఇందులో తెలియజేశాడు. రాజులు నీతిమంతులు కాకుంటే ధనాశాపరులైతే సమాజంలోని ప్రజా ధర్మాలు ఉత్తములు మొదలైన వారు నష్టపోతారు అని పేర్కొన్నారు రాజు అనే శబ్దం వినడానికే రోత కలిగిస్తుందని వాపోయారు. రాచరిక వ్యవస్థ స్వరూపాన్ని వర్ణిస్తూ దానిలోని లోపాలను ధూర్జటి తన శతకంలో-----------

**"రాజు మత్తుల్ వారి సేవ నరకప్రాయంబు వారిచ్చ**
**నం బోజాక్షి చతురంతయాన తురంగి భాషాదులాత్మ వ్యద**
**భీ జంబుల్ తదిపే చాలు బరితృప్తి బొందితిన్ జ్ఞానం ల**
**క్ష్మీ జాగ్రత్త పరిణామ మిమ్ము దయతో శ్రీకాళహస్తీశ్వరా!"**

ఈ పద్యంలో రాజులు గర్వాంధులని వారి సేవ నరకయాతనతో సమానమని ఆ రాజులు ఇచ్చే స్త్రీలు ,పల్లకిలో ,గుర్రాలు, అలంకారాలు మొదలైనవి ఆత్మకు బాధ కలిగించేవి మాత్రమే. వాటిని ఇదివరకే అనుభవించాను ఇక అవేమి నాకు వద్దు. కేవలం జ్ఞాన సంపద ఫలం మైన మోక్షాన్ని మాత్రమే ప్రసాదించు అని ఈ శతకం ద్వారా సమాజంలోని సామాజిక విశ్లేషణను తెలియజేశారు.

**ముగింపు:**

: సామాజిక విశ్లేషణను అనేక కోణాలలో నిరూపించవచ్చు అని ఈ శతకం సమాజంలో వస్తువు కావడం వలన శతక పద్యాలు ఎక్కువగా ప్రజలను నోటిలో నానుతూ ఉంటాయి . వేమన కవి, చౌడప్ప మొదలైన వారు పద్యాలకు అజ్ఞాత కవులు రచించిన సమానమైన పద్యాలు కొన్ని ప్రచారంలోకి వచ్చి ఏది మూలకర్త పద్య మో గుర్తుపట్టలేని విధంగా స్థిరపడిపోయాయి. ఈ శతకాన్ని పరిశీలించినట్లయితే ఆ సంఖ్యాకంగా ఉన్న సామాజిక అంశాలు స్వరూపం మరింతగా వెల్లడి అవుతున్నాయి.

**ఉపయుక్త గ్రంథ సూచి:**

1. కె . గోపాల కృష్ణారావు (1976) ఆంధ్ర శతక సాహిత్య వికాసం.
2. జి నాగయ్య (2009) తెలుగు సాహిత్య సమీక్ష.
3. వంగూరి సుబ్బారావు (1957) శతక కవుల చరిత్ర ము
4. దివాకర్ల వెంకట అవధాని (1965) ఆంధ్ర వాంగ్మయ చరిత్ర ము
5. వీర వెంకటయ్య ,కొండపల్లి (1931) శ్రీకాళహస్తీశ్వర శతకం.